# మంచు తెరలు

—కె. వి. ఆర్. శర్మ

సాయంకాలం అయిదుగంటలు కావస్తుంది. సరస్వతి బాల్కనీపై అల్లుకున్న సన్నజాజిపందిరిక్రింద కూర్చుని సన్న జాజులమీద నుంచి వచ్చే పరిమళ పిల్లవాయువులను ఆనందంగా ఆస్వాదిస్తూ, ఏదో తెలియని అనిర్వచనీయమైన వింతహాయిని పొందుతున్నట్లు హృదయం చెపుతోంది సరస్వతికి. ఆ ఏమిటి ఆ ఆనందంలోని హాయి అని ప్రశ్నించుకుంటే రెండు సంవత్సరాల నుంచి ఇంటిపైపుకు (తమ) రానిరమేష్ నిన్న ఆదేసమయంలోవచ్చి ఏదోముఖ్యమైన విషయం మాట్లాడాలని సరస్వతిని క్రిందకురమ్మని పిలు అని పనిపిల్లతో చెప్పి పంపాడు ఇంతకాలంనుండి రాని రమేష్ ఈనాడు వచ్చాడంటే ఆశ్చర్యపడుతూ మొదలు నమ్మలేకపోయింది, అసలు రమేష్ తమఇంటికి రాకపోవటానికి కారణంకూడాతనే. వెంటనే వెళ్ళి రమేష్‌వడిలో వాలిపోయి ఎన్నో విషయాలు మాట్లాడాలని అనుకున్నది ఆనందం పట్టలేక తొందరగా అడుగు ముందుకు వేయబోయింది కాని అంతలోనే తనలో దాగివున్న అంతరాత్మ ఎదురు తిరిగింది. అంతవరకు ఎంతో సంతోషంలోవున్న సరస్వతి అహం దెబ్బతిని ప్రతీకారవాంచ చెలరేగింది. ఎందుకు

ఆరోజు తనకుబాగాగుర్తు అంతవరకు రమేష్‌ను ఒక దైవంగా హృదయంగల వ్యక్తిగానమ్మి తన హృదయాన్ని అతనికి అంకితంచేసింది. కనీసం రోజుకో వుత్తరం వ్రాసేదాకా నిదురపట్టేది కాదు॥ వుత్తరాల్లో ఏమేమో పిచ్చిగా వ్రాసేది. ఎన్నివుత్తరాలు వ్రాసినా ఎంతవ్రాసినా ఇంకా ఏదేదో వ్రాయలేకపోయాననే అని మనస్సు అసంతృప్తిని వ్యక్తపరిచేది. తనప్రేమ విషయం అక్క రాజేశ్వరికికూడా తెలుసు. అక్క రాజేశ్వరి సురేందర్‌ను మనసారా ప్రేమించిన విషయం తనకుకూడా తెలుసు

రాజేశ్వరి. సరస్వతికంటేఒకచాయ తక్కువైనా 'ఎత్తుకుతగ్గలావు' కోల ముఖం, చక్రాలవంటి పెద్ద పెద్దకళ్ళు చూడటానికి ఆకర్షనీయంగావుంటుంది చూపులకు అంతవరకూ నువ్వేనా ప్రాణం నీవులేనిదే నాజీవితం పెను యెడారికాదా! అంటూ ఏవేవో మాటలువల్లించిన సురేందర్ కంటే అందంగావున్నమరో అమ్మాయిని వల్లోవేసుకున్నాడు. ఆసంగతిమొదలుతెలిసినమ్మలేకపోయినప్పటి చివరకు నిజంతెలుసుకొని ఎంతోబాధపడింది.తనసర్వస్వాన్ని అర్పించినందుకు (ఆ వంచకుడికి) ఒకవిధంగాసంతోషపడ్డది. అక్క రాజేశ్వరి ఆవిషయం చెప్పినదగ్గరనుంచి సరస్వతికి పురుషజాతిపై వున్న నమ్మకంకాస్తా సడలిపోయింది. ఒకవిధమైననటువంటి ప్రతీకారవాంఛ (పురుషజాతిపై) చెలరేగింది. ఒకవిధంగా తనకు భయం కూడా పట్టుకొన్నది. ఎందుకంటే తను వ్రాసిన వుత్తరాలు అనేకం రమేష్‌వద్ద వున్నాయి, వాటిలో 'బ్లాక్ మెయిల్' చేస్తాడేమోనని అనుమానం వేసింది. ఎలాగయినా వుత్తరాలు (తనవి) తీసుకోవాలని ఆరోజువుదయం రమేష్‌ని తను వ్రాసన వుత్తరాలు తనవద్దలేవు చింపివేశానని చెప్పాడు రమేష్. రమేష్ మాటలపై నమ్మకం కుదరలేదు. పైపెచ్చు అనుమానంకూడా దృఢపడింది. అప్పటినుండి రమేష్‌అంటే అసహ్యం కలిగి మాట్లాడటంకూడా మానివేసింది అదిమొదలు ఇంటికి రావడం మానివేశాడురమేష్ పీడ విరగడయి పోయిందనుకొన్నది కానీ అంతర్గతంగా హృదయంలో దాగివున్న ప్రేమ అప్పుడప్పుడు తొంగిచూసేది. ఇన్నాళ్ళనుండి తనుమాట్లాడక పోయినప్పటికి ఈరోజు తనకోసం ఇంటికి సిగ్గులేకుండా ఏముఖం పెట్టుకొనివచ్చాడా అనుకొని ఇంట్లో వుండికూడా లేడని పనిపిల్లచేత చెప్పి క్రిందకు పంపింది. అతనిని దెబ్బతీసి అవమానించి పంపానుకదా! అని ఒకవిధంగా మనసుని తృప్తి పరచుకొన్నది సరస్వతి॥

అక్క రాజేశ్వరికి కుదుపుతో ఈ లోకంలోకి వచ్చిపడింది స ర స్వ తి. "రమేష్‌పంపించాడు ఇదినీకుఇవ్వమని" అంటూ బరువుగా సీలువేసివున్న పెద్ద పేకెట్టు, ఒకకవరు సరస్వతి ఒడిలో వుంచివెళ్ళిపోయింది రాజేశ్వరి. ఒక నిముషకాలం ఆశ్చర్యంలోంచి తెప్పరిల్లి ముందుగా సీలుతీసిచూసింది. అందులో తనువ్రాసిన (రమేష్‌వుత్తరాలు చూచివిస్తుపోయింది. పైనవున్నరమేష్ వ్రాసిన వుత్తరాన్ని మడతలు విప్ప చదవ నారంభించింది. ఆ వుత్తరం చదువుతున్నపుడు సరస్వతిలో పెను తుఫాను చెలరేగినట్లు ఆమెముఖం చూసినవాళ్ళు ఇట్టేచెప్పగలరు. మెదడు మొద్దుబారిపోయింది, తనిప్పుడు ఏం

# మంచు తెరలు

చేయాలో కూడా తెలుసుకోలేని స్థితిలో వుంది కళ్ళలోంచి నీరు నదీప్రవాహంలా పారుతున్నాయి వెంటనే క్రిందకు దిగివచ్చి గేటుతీసుకొని బయటకు వచ్చింది అటునుండి వస్తున్న టాక్సీని ఆపి "ఏరోడ్రోమ్ తొందరగా పోనీ లేకపోతే ప్లెయిన్ (Plain) వెళ్ళిపోతుంది" అంటూ డ్రయివర్‌ను తొందర చేసింది టాక్సీలో కూర్చుండేగాని మనసు పరుగెత్తే వేగంతో టాక్సీవేగాన్ని పోల్చుకొని డ్రయివర్‌ని హెచ్చరిస్తున్నది. మధ్యమధ్యలో. ఏరోడ్రోమ్ చేరుకొనే సరికి ఆరుగంటల ఇరవైఐదు నిముషాలయింది, ప్లయిన్ బయలుదేరటానికి రెండేరెండు నిముషాలుంది, టాక్సీ వాడిని అక్కడేవుండమని చెప్పి పరుగులాంటి నడకతో లోపలికి దారితీసింది సరస్వతి అప్పటికే లండన్ వెళ్ళేవిమానం గాలిలోకి ఎగిరింది. రమేష్ రమేష్ అంటున్న సరస్వతి వేసిన కేకలు గగనంతలంతో ఎగిరిపోతున్న విమానంలో కూర్చున్న రమేష్‌కు వినిపించలేదు పైకి ఎగిరిపోతున్న విమానాన్ని అచేతనంగా అలాగేచూస్తూనిలబడిపోయింది సరస్వతి. ఇంటికి ఎలాచేరుకున్నదో కూడా తెలీదు. రమేష్ ఆఖరుసారిగా వ్రాసినవుత్తరాన్ని ఎన్నిసార్లు చదువుకున్నదో లెక్కలేదు అయినా మళ్ళీ ఒకసారి వుత్తరాన్ని చేతిలోకి తీసుకొని చదువ నారంభించింది.

ప్రియమైన సరూ?

నిన్న మీ ఇంటికివచ్చాను నీవు ఇంట్లోవుండికూడా లేవనిచెప్పిపంపావు, అపుడు నా హృదయంఎంతబాధ పడిందో తెలుసా? నీవు వ్రాసినవుత్తరాలు ఇవ్వటానికే వచ్చాను. కానీ నీవునన్ను ఇప్పటికీ గానా అర్థం చేసుకోనందుకు విచారిస్తున్నాను వుత్తరాన్ని ఎలా మొదలుపెట్టి ఎలాముగించాలో తెలియనిస్థితిలోవున్నాను. అయినా నాకు చేతనైనవిధంగా వ్రాస్తున్నాను నీలా వుత్తరాలు వ్రాయటం చేతగానందుకు ఒక విధంగా సిగ్గుపడుతున్నాను డియర్ సరూ! హృదయంలేని దైవం దుర్భరం నావల్లనీకు ఎటువంటి బాధకలిగినా నేనుభరించలేను. అలానే నీయందు ప్రవర్తిస్తే మనసారా క్షమించగలవని వివరిసారిగా వుత్తరం వ్రాస్తున్నాను. నీ గురించి తలవనిక్షణంలేదంటే నీకునమ్మకంలేదేమో! నీకోసం తపించి దాదాపు పిచ్చివానిదశలో చేరుకోవటానికి ఇంకా ఎంతోకాలంపట్టదు. దగ్గరకే సమీపించింది నీమీద వ్యామోహం, మనం కలసి తిరిగిన ప్రదేశాలు,నువ్వుచిలిపిగా చిరుకోపతో మాట్లాడిన మాటలు (నాతో) అందమైన నీ కనుబొమ్మల వయ్యారం, ఆ కనుబొమ్మలక్రింద అందమైన వింత కాంతితో ప్రకాశించే నీ నయనాలు నా బుర్రలో సినిమారీలులా తిరుగుతున్నాయి. వీటి బాధను మర్చిపోవటానికే దూర దేశానికిపోతున్నాను. బహుశ మళ్ళీ ఈ జన్మలో మనదేశం తిరిగి రాలేనేమో! పూ సౌందర్యం ప్రకృతిసొత్తు పూ పరిమళం పవనునిసొత్తు, పూ మధువు తుమ్మెదసొత్తు అని గొప్పరచయిత వ్రాసినమాటలు గుర్తుకొస్తున్నాయి. ఆ పువ్వు స్థానంలో నిన్నూహించుకున్నాను కాని విచిత్రమేమిటంటే పైనచెప్పిన పుష్పంలో సౌందర్యాన్ని ప్రకృతికి పరిమళం పవనునికి, మధువు తుమ్మెద ఈ ముగ్గురు పంచుకుంటారు కానీ నీసౌందర్యం నీలోనిమధువు,పరిమళం అంతా నాసొత్తుగానే భావించినందుకు (ఒకప్పుడు) నన్ను స్వార్థపరునిగా భావించటం లేదు కదా! పూర్వం నువ్వునాకు వ్రాసిన వుత్తరాలలోని మాటలు నాకిప్పుడు జ్ఞప్తికి వస్తున్నాయి.

నిన్నుచూసింది మొదలు ఒకటే కలలు నిన్ను వలచింది మొదలు ఎదలో అలలే అలలు అని వ్రాశావు ఒకనాడు. కాని ఇప్పుడు నేనునీకు దూరంగా వుంటేనే ఆనందిస్తావేమో!

నిన్నే వలచితినోయి, కన్నుల్లో దాచితినోయి, వెన్నెల్లో వేచితినోయి నీకై అభిసారికనై ఓ ప్రియా...... అని ఒకవుత్తరములో వ్రాశావు ఈ పాటను రాబోయే శ్రీవారి గురించి కన్నని కలలుకంటూ విలపించుతూ పాటా పనుకొంటున్నాను (ఇప్పుడు) అలా వెన్నెల్లో అభిసారికలా వేచియుండి, నీకన్నుల్లో నన్ను దాచుకొంటూ లేకపోవడం నాదురదృష్టం, నీవువ్రాసిన ఉత్తరాలునాదగ్గరేవున్నా లేవనిప్రమాణంచేశాను ఎందుకో తెలుసా?కనీసంవాటినిచూసుకొని అయి నాతృప్తిపడాలని అప్పుడప్పుడు. మనమధ్య అనుకోకుండా "మంచు తెరలు" లాంటి అపోహలు కలగటం నాకుఎంతో విచారాన్ని కలిగిస్తుంది. ఇకముందు నా భావిజీవితంలో ఎప్పుడూ మంచుతెరల పరదాలవెనక దాగివుండవద్దని మనసారా వేడుకుంటూ శెలవు తీసుకుంటున్న

ఒకనాటి నీ ప్రియతముడు
రమేష్

అలా వున్న వుత్తరాన్ని చదువుతూ నిద్రాదేవి ఒడిలో ఎప్పుడు ఒరిగి పోయిందోకూడా తెలియదుసరస్వతికి. ★

